ప్రజాశక్తి

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



కేర్ అండ్ షేర్ వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులు





బాధితులను పరామర్శిస్తున్న మంత్రి నారాయణ



బాధితులను పరామర్శిస్తున్న బాబూరావు

అతిసార విజృంభణ



- గంటగంటకూ పెరుగుతున్న బాధితులు
- రోగులతో వైద్య శిబిరం కిటకిట
- మంత్రి నారాయణ, సిపిఎం, వైసిపి నేతల పరామర్శ

విజయవాడ 57వ డివిజన్ న్యూ రాజ రాజేశ్వరిపేట (న్యూ ఆర్ఆర్‌పేట)లో అతిసార కేసులు పెరిగిపోతున్నాయి. గురువారం సాయంత్రానికి వందకుపైగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 122 అతిసార కేసులు నమోదైనట్లు అధికారికంగా ప్రకటించారు. వీరిలో 61 మంది ఆస్పత్రుల నుండి డిశ్చార్జి కాగా, 61 మంది వరకు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. బాధితులు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో, కేర్ అండ్ షేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారు. న్యూఆర్ఆర్‌పేట ప్రాంతంలో ఎక్కడచూసినా వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న వారే కనిపిస్తున్నారు. గంటగంటకు అతిసార కేసులు పెరుగుతున్నాయి. ప్రతి ఇంట్లో ఇద్దరు ముగ్గురు బాధితులు మంచం పట్టారు. కేర్ అండ్ షేర్ పాఠశాల శిబిరంలోని బాధితుల్లో కొంతమందిని మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్‌లలో ప్రభుత్వాస్పత్రికి పంపుతున్నారు. మరికొంత మంది బాధితులు నేరుగా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. పైపుల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు కలుషితం అయిన కారణంగా అతిసార ప్రబలినట్లు భావిస్తున్నారు. అతిసార బాధితులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, వైద్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విఎంసి కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పరామర్శించారు. కేర్ అండ్ షేర్ వైద్య శిబిరం పక్కనే ఉన్న మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి పైపుల ద్వారా జరిగే మంచినీటి సరఫరాను నిలుపుదల చేశారు. ట్యాంకర్ల ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్నారు. న్యూ ఆర్ఆర్‌పేట పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు.

... వార్తలు లోపలి పేజీల్లో

యూరియా కొరతపై నిలదీత

- జడ్‌పిలో పలు సమస్యలపై గళమెత్తిన సభ్యులు
- ప్రోటోకాల్ సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- చైర్‌పర్సన్‌పై దాడి కేసు నిందితుల అరెస్టులో నిర్లక్ష్యంపై ఆగ్రహం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జడ్పీ సభ్యులు అధికారులను నిలదీశారు. యూరియా కొరత, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు, ప్రొటోకాల్ అమలులో నిర్లక్ష్యం, సాగునీటి విడుదల, కాలువల మరమ్మత్తులు తదితర అంశాలపై గళమెత్తారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన గురువారం జరిగింది. తొలుత జడ్‌పి సమావేశపు హాలులో స్థాయి సంఘాల సమావేశాలు జరిగాయి. అనంతరం జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, విద్య, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ తదితర శాఖల పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. ముందుగా వ్యవసాయశాఖ అధికారులు ఖరీఫ్ పంటల సాగు, ఈ క్రాప్ నమోదు అంశాలపై వివరణ ఇస్తుండగా సభ్యులు యూరియా అందక రైతులు అవస్తలు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని అధికారులను డిమాండ్ చేశారు. గత ఏడాదికన్నా యూరియా అధికంగా సరఫరా అయ్యిందని, పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని ఎన్‌టిఆర్ జిల్లా



జడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

వ్యవసాయ అధికారి ఇచ్చిన వివరణపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకొచ్చారు. సమస్య లేకుంటే రైతులు కర్రలు, చెప్పులను క్యూలైన్లలో పెట్టి పిఎసిఎస్‌ల వద్ద ఎందుకు పడిగాపులు కాయాల్సి వస్తోందో చెప్పాలని డిమాండ్ చేశారు. యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార టిడిపి నాయకులు కట్టలు కట్టలు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించడంతో సమస్య వచ్చిందని విమర్శించారు. తరకటూరు పిఎసిఎస్‌కు ఇప్పటి వరకు ఒక్క కట్ట యూరియా సరఫరా కాలేదని, రాయవరం పిఎసిఎస్‌కు అవసరమైన మొత్తంలో సగం మాత్రమే సరఫరా అవ్వడంతో యూరియా దొరక్క రైతులు అవస్థలు పడుతున్నారని గూడూరు జడ్పీటీసీ, ఎంపిపి అన్నారు. అంతటా ఇదే సమస్య ఉందని, యూరియా అందక రైతులు అవస్థలు పడుతుంటే అధికారులు మాత్రం సమస్య లేదని చెబుతున్నారని ఇతర సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కైకలూరు నియోజకవర్గంలో రైతులందరికి యూరియా అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చెప్పారు. ఈ ఏడాది అంతర్జాతీయంగా ఏర్పడిన సంక్షోభం కారణంగా దేశ వ్యాప్తంగా యూరియా సమస్య వచ్చిందని కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 15 రోజులు ముందుగా పంటల సాగు జరిగిందని చెప్పారు. వెద పద్ధతిలో సాగయిన వరి దెబ్బతినడం, అధిక వర్షాలకు ముంపుకు గురైన పొలాల్లో తిరిగి వరి నాట్లు వేయడం తదితర కారణాలతో యూరియా వినియోగం పెరగడం సమస్యకు కారణంగా ఉందని చెప్పారు. ఒక్క సెప్టెంబర్‌లోనే జిల్లాకు ఆరు వేల టన్నులకుపైగా యూరియా సరఫరా అయిందని, సమస్య (మిగతా 2లో)

కలుషిత నీరే దిక్కు !

- గుణపాఠం నేర్వని ప్రభుత్వం, విఎంసి
- ప్రతి ఏటా ప్రబలుతున్న అతిసార

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలో కలుషిత నీరు సరఫరా చేస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నగరపాలక సంస్థ అందించే తాగునీరు కలుషితం అవుతోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నీటినే ప్రజలు తాగుతుండడంతో ప్రజలు అతిసార బారిన పడుతున్నారు. వందలాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. గతేడాది అతిసారతో మొగల్రాజపురంలోని చంద్రరాజేశ్వరరావు నగర్, సింగ్‌నగర్ పాయకాపురం, రాధానగర్, ప్రజాశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో 10 మందికిపైగా మరణించగా, వందల మంది ఆస్పత్రుల పాలయ్యారు. తాజాగా 122 మంది అస్వస్థతకు గురయ్యారు. ఒకరు మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. విజయవాడ నగరంలో 243 కిలోమీటర్ల పొడవున మంచినీటి పైప్‌లైన్లు ఉన్నాయి. నగరంలో మెయిన్, ట్రంక్ లైన్లు మినహాయిస్తే... అంతర్గత బ్రాంచ్ లైన్లు దాదాపుగా డ్రెయినేజిలో నుంచే పోతున్నాయి. దశాబ్దాల క్రితం వేసిన ఐరన్ మంచినీటి పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయాయి. దీంతో, డ్రెయినేజీ వాటర్ కలిసి నీరు మొత్తం కలుషితం అవుతుంది. దీంతో వాంతులు, విరోచనాలతో ప్రజలు బాధపడుతున్నారు. సింగ్‌నగర్ పాయకాపురం, కండ్రిక,





రాధానగర్, ప్రజాశక్తి నగర్, వన్‌టౌన్‌లోని గొల్లపాలెంగట్టు (50వ డివిజన్), చిట్టినగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, కృష్ణలంక 22వ డివిజన్‌లోని భ్రమరాంభపురం, ఆయిల్ కోట్టు, కోతమిషన్ రోడ్డు, బాపనయ్యనగర్, రామలింగేశ్వర్‌నగర్, వన్‌టౌన్, టూటౌన్, త్రి టౌన్ ప్రతి ఏరియాలోనూ కలుషిత నీరే గతన్నట్లుగా ఉంది. హెడ్ వాటర్ వర్క్స్ (ఇంటెక్ వెల్స్) వద్ద నీటిని శుద్ధి చేసేందుకు రూ.58 కోట్లకుపైగా నగరపాలక సంస్థ ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నా (మిగతా 2లో)

వసతుల్లేవు... పట్టించుకోవట్లేదు..!

ప్రజాశక్తి-విజయవాడ: డయేరియాతో అనేక మంది నీరసిస్తూ తీవ్ర అస్వస్తతకు గురౌతున్నారు. రెండు, మూడు రోజుల పాటు వాంతులు, వీరోచనాలతో బాధపడుతున్నారు. అరకొర వైద్యంతో పలు రూపాల్లో అవస్థలు పడుతున్నారు. సోమవారం నుంచి గురువారం వరకు వందల సంఖ్యలో డయేరియా సోకిన వారు జిజిహెచ్‌లో, కేర్ అండ్ షేర్ మున్సిపల్ స్కూల్లోని ఉచిత వైద్యశిబిరంలో వైద్యం పొందుతున్నారు. ఇక్కడి వైద్యం సరిగా లేదని అనేక మంది ప్రయివేటు వైద్యశాలలకు తరలిపోతున్నారు. వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో కనీస వసతులు లేవని, అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి చూడటం తప్ప మెరుగైన వైద్యం అందించే పరిస్థితి లేకుండా పోయిందని కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.



నీరసంగా ఉంది : టి.ప్రసాద్, కారు డ్రైవర్

బుధవారం నుంచి వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందిపడుతున్నా. మా అమ్మ సుగుణ, తమ్ముడు వెంకటనర్సింహారావు కూడా డయేరియాతో అవస్థలు పడుతున్నా వైద్య శిబిరానికి రావడానికి విముఖంగా ఉన్నారు. కలుషిత నీరు తాగినందున డయేరియా వచ్చినట్లు తెలుస్తుంది. ఇక్కడ వైద్యం సరిగా అందదనే ఉద్దేశంతో ఇంటి వద్దనే వారు ఉన్నారు. వైద్యం అందుతున్నా నాకు చాలా నీరసంగా ఉంది.

అతిసార బాధితుల ఆవేదన



వైద్యం సరిగ్గా లేదు : బి.శంకర్

మూడు రోజుల నుంచి వాంతులు, విరోచనాలతో అవస్థలు పడుతున్నా. వాటర్ ట్యాంక్ వెనుకాల ఉంటున్నాం. పైపుల్లో కలుషిత వాటర్ సరఫరా అవుతుంది. దానినే తాగాల్సి వస్తోంది. వైద్యం సరిగా లేదు.



నీరు ఎర్రగా వస్తుంది : షేక్ ముంతాజ్

నిన్నటి నుంచి వాంతులు, విరోచనాలు. మురుకులుగా, ఎర్రగా వస్తున్న నీటిని తాగాల్సి వస్తోంది. వాసన కూడా వస్తుంది. ఏమి తినే పరిస్థితి లేదు. లూజ్ మోషన్లు, వాంతులతో నీరసంగా ఉంది. బిపి ఎక్కువగా ఉందని సెలైన్ కూడా పెట్టలేదు.



నీరు వాసన వస్తుంది : బి.దుర్గారావు

నిన్నటి నుంచి వాంతులు, విరోచనాలు. కారు డ్రైవర్‌ని. కలుషితమైన నీటిని తాగడం వల్ల డయేరియా వచ్చింది. ఈ మధ్య కాలంలో పైప్‌ల ద్వారా వచ్చే నీరు వాసన వస్తుంది.



ఇంటిల్లపాదికి డయేరియా : దాసరి ముసలి

కొడుకు, కూతురు, మనవడు, మనవరాలు అందరికీ విరోచనాలు, వాంతులు. వారందరూ జిజిహెచ్‌లో ఉన్నారు. వారికి ఎలా ఉందో భయంగా ఉంది. తాము కాగితాలు ఏరుకుంటూ జీవిస్తుంటాం. నిరుపేద కుటుంబం. తమ ఇంటి సమీప ఎటిఎం సందులో 20 కుటుంబాల వారికి కూడా వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు.



నీరు బాగోలేవు : కట్టా రూద్

తెల్లవారు జామున మూడు గంటల నుంచి వాంతులు, విరోచనాలు. భయమేసి వైద్యశిబిరానికి వచ్చాను. తాము తాగుతున్న నీరు బాగాలేవు. వాసన కూడా వస్తుంటుంది. వైద్యం సరిగా లేదు. ఏమి జరుగుతుందో ఆందోళనకరంగా ఉంది.



నీరు తాగలేకపోతున్నాం : అనిత

అపార్ట్‌మెంట్‌లో అందరికీ వాటర్ మడ్డిమడ్డిగా వస్తుంది. పైప్‌ల ద్వారా వచ్చే నీటిని తాగలేకపోతున్నాం. ఎవరికి చెప్పాలో అర్థకావడం లేదు.

మొదటిపేజీ తరువాయి

కలుషిత నీరే దిక్కు!

పూర్తి స్థాయిలో నీటి క్లోరినేషన్ జరగడం లేదు. ప్రజలకు నీటిని సరఫరా చేసే హెడ్ వాటర్క్స్‌లోని 8 ఎంజిడి (మిలియన్ గ్యాలన్ల ఫర్ డే), 11 ఎంజిడి, 16 ఎంజిడి ప్లాంట్స్‌లోని ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీని ద్వారా నీరు ఫిల్టరేషన్ పూర్తి స్థాయిలో జరగడం లేదు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నదిలో నుంచి ఇన్‌టెక్‌వెల్స్ ద్వారా 65 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేయాల్సి ఉండగా... 38 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే ఆయా ప్లాంట్లకు విడుదలవుతుంది. నాడు వామపక్షాల పాలనలో నిర్మించిన 11 రిజర్వాయర్ల నిర్వహణ ప్రస్తుతం అస్తవ్యస్తంగా తయారైంది. నగరవ్యాప్తంగా ఉన్న 72 ఓవర్‌హెడ్ ట్యాంకులను సరిగా శుభ్రం చేయడంలేదు. హెడ్ వాటర్ వర్క్స్, ఫిల్టర్ బెడ్లు, ఇతర రిజర్వాయర్లు, పైప్‌లైన్ల నిర్వహణ అన్నింటినీ బాగు చేసి, రన్నింగ్‌లో ఉంచడానికి 350 మంది టెక్నీషియన్స్, ఆపరేటర్లు, ఇతర సిబ్బంది అవసరం కాగా, కేవలం 150 మంది సిబ్బంది మాత్రమే పని చేస్తుండడంతో వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. బోర్ వాటర్ పంపింగ్ చేసి, నీటిని క్లోరినేషన్ చేయడానికి (క్లోరిన్-ఆలం కలిపేందుకు) 12 డోజర్లు ఎప్పుడో కొనుగోలు చేయాల్సి ఉన్నా నాలుగు డోజర్లు కొనుగోలు చేశారు. దీని వల్ల క్లోరినేషన్ చేయకుండానే బోర్ వాటర్‌ను యధావిధిగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికైనా ఎప్పుడో వేసిన పైపులైన్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

యూరియా కొరతపై నిలదీత

పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు. యూరియా రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా జెసి ఇలక్కియా, నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లాపల్లి వినూత్న తెలిపారు. సమస్య పరిష్కారానికి ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేయాలని సూచించారు. చిత్తూరు జిల్లాలో మామిడికి కనీస మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, నూజివీడు ప్రాంతాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయడంతో ఈ ప్రాంతంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని నూజివీడు జడ్పీటీసీ అన్నారు. గత ఏడాది ఆగస్టులో తువ్వ కాలువకు గండ్లు పడి 2 వేల ఎకరాల్లో ఇసుక మేట వేసిందని, దీన్ని తొలగించడానికి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. గండ్లు పూడిక పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వివరణ ఇవ్వాలని జలవనరులశాఖ విజయవాడ ఎస్ఇని నిలదీశారు. కృత్తివెన్ను, కలిదిండి తదితర కాలువ శివారు ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారని, సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొటోకాల్ అంశంపై ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తున్నా న్యాయం జరగడం లేదని సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ బాలాజీ స్పందిస్తూ ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిన వెంటనే లిఖిత పూర్వక ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. పెడన నియోజకవర్గంలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఆధారాలను చూపుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెండు నెలల క్రితం జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి చేసిన నిందితులను ఇప్పటికీ అరెస్టు చేయకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం వద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఈ దాడిపై ఎఫ్ఐఆర్ నమోదైనట్లు ఎస్పీ చెప్పారని, విచారణ త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ బాలాజీ తెలిపారు. పలు పాఠశాలల సమస్యలతోపాటు తల్లికి వందనం తదితర అంశాలపై చర్చ జరిగింది. సభ్యుల గౌరవ వేతనాలు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే చెల్లించాలని సభ్యులు కోరారు. ఈ క్రమంలో 2024 జనవరి నుంచి 2025 మే వరకు ఉన్న 18 నెలల బకాయిల మొత్తం రూ.74,93,655 జిల్లా పరిషత్ నిధుల నుండి చెల్లించేందుకు, అలాగే ప్రభుత్వం నుండి గ్రాంట్ వచ్చిన తదుపరి జిల్లా పరిషత్ నిధులకు ఆ మొత్తాన్ని సర్దుబాటు చేసేందుకు సమావేశంలో తీర్మానించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మినహా మిగిలిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవ్వరూ సమావేశానికి హాజరు కాలేదు. ఇంకా జడ్పి సిఇవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినిట్స్ బుక్ పోయినది

అవనిగడ్డ మండలం, రామకోటిపురం గ్రామానికి చెందిన బర్మా కోటేశ్వరరావు, తండ్రి : రామయ్య అవనిగడ్డ ఎన్.జి.ఓస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ గుమస్తాగా విధులు నిర్వహిస్తుండగా, సెప్టెంబర్ 10వ తేదీ సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తూ అవనిగడ్డ కొత్తవంతెన సెంటర్‌లో ఆగి టిఫిన్ సెంటర్‌కు వెళ్ళి టిఫిన్ తిని తిరిగి వచ్చి చూడగా, తన వాహనంలో వుండాల్సిన కార్యాలయం మినిట్స్ బుక్ కనిపించలేదు. కావున మినిట్స్ బుక్ ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా నా సెల్ నెం.9491140466కు ఫోన్ చేసి తెలియజేయగలరు.

ఇట్లు
బర్మా కోటేశ్వరరావు, తండ్రి : రామయ్య,
రామకోటిపురం, అవనిగడ్డ మండలం.
సెల్ : 9491140466

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE, R. R.DIST, AT :: L.B.NAGAR
O.S.No. 163 of 2000

Between:
B.R.Susheela & Another ...Plaintiffs
AND
A.Prakash Rao & Others ...Defendants
TO,
D18. B.Rama Kumari, W/o.Late. B.G.Das Chowdhary,
D19. B.Shanti Bala, D/o.Late B.G.Das Chowdhary Aged about 30 years, Occu :Housewife,
D20. B.Sai Kishore, S/o.Late.B.G.Das Chowdhary, Aged about 29 years , Occu :Student, All are R/o.1-270,Sai Nagar, Saptagiri Grameena Bank Road Taadi gadapa Sulabhi Poranki, Vijayawada, Krishna District, Andhra Pradesh.

NOTICE

Whereas, the above named plaintiffs have instituted above said suit for Partition and Separate possession against the Defendants. You are here by summoned to appear the Hon'ble III Addl.Senior Civil Judge, Rangareddy District, At: L.B.Nagar in Person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit on the **25-09-2025,** at **10-30** A.M. failing which the case will be heard and determined in your absence as per law.

//BY THE ORDER OF THE COURT //

Sd/- P.KOTIREDDY,
Advocate.
Address: Plot No. 130, Road No.9,Bhavaninagar Mansoorabad, Hyderabad-500068. Phone:9989275373

CHANGE OF NAME

Mukkara Satyanarayana Reddy S/o Late Mukkara Krishna Reddy, residing at D.No.1-70, Mylavaram, Velvadam (V) NTR District - 521230, here by declare that I have married Mukkara Venkata Ramana, D/o Nalamolu Venkata Reddy, Marrage date on 22-07-2004 . I intend to include her name as my spouse in my passport. Previous marriage has been dissolved

CHANGE OF SURNAME

I, **Yerramsetti Naga Malleswara Rao,** (Old Name), S/o. Y. Panduranga Rao, R/o. D.No. 1-60, Main Road, Chennuru (V), Pedana (M), Krishna Dist. - 521 366, A.P. I, declare that I, have changed my surname as **YARRAMSETTI NAGA MALLESWARA RAO** (New Surname). Here after my name is known and called as **YARRAMSETTI NAGA MALLESWARA RAO.**

CHANGE OF SURNAME

I, **YERRAMSETTI GOPICHAND,** (Old Name), S/o. Yarramsetti Naga Malleswara Rao, R/o. D.No. 1-60, Main Road, Chennuru (V), Pedana (M), Krishna Dist. - 521 366, A.P. I, declare that I, have changed my surname as **YARRAMSETTI GOPICHAND** (New Surname). Here after my name is known and called as **YARRAMSETTI GOPICHAND.**

మహారాజశ్రీ గూడురు 7వ అదనపు జిల్లా జడ్జికోర్టు మరియు మోటర్ ఆక్సిడెంట్స్‌క్లైమ్ ట్రిబునల్ కోర్టులో
MVOP NO.21/2024

Shaik Khadar Basha ...Claimant
Vs
Surindra Singh and 2 others ...Respondents

నోటీసు

To Respondent No. 2
Abdul Azeem, S/o. Abdul Rehman, Owner of Crane Bearing No. AP-03-CR-2924, R/o 12-54, Krishna Nagar, Kanuru, Vijayawada, Krishna Dist.

పై నెంబరు కేసులో పిటిషనరు / Claimant తనకి జరిగిన ఆక్సిడెంట్‌లో నష్టపరిహారము కోరుచూ పై కోర్టులో పిటిషను పెట్టి వున్నందున మీకు నోటీస్ల నిమిత్తం తేది 25.09.2025న వాయిదా వేసినారు. కావున ఆ రోజు నీవు గానీ, నీ తరపు లాయరుగానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
S.CHANDRA MOHAN REDDY
Advocate for Claimant, Guduru

IN THE COURT THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, AT :: MIRYALAGUDA
O.P.NO.4 OF 2025

BETWEEN:
PERUPOGU SHYAM BABU ... PETITIONER
AND
PERUPOGU MANIKYAMMA ... RESPONDENT
To
PERUPOGU MANIKYAMMA, W/o Shyam Babu, D/o Kethupally Rehabhan, Aged about 43 years, Occ: Handcraft Work, C/o Kethupally Yohan, H.No.10-34, Mailurayi Center, Gollapudi, Vijayawada Rural, Krishna District.

PUBLIC NOTICE

The Petitioner herein had filed the above O.P. under Section 10 (1) (ix) (x) of Indian Divorce Act, 1869 against you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to **07.10.2025** at **10.30** a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)

Sd/- **PULI SRIRAMULU,**
Advocate
Miryalaguda,
Phone: 9948412717

వేలం ప్రకట
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 24/2017 ఇన్ ఓ.యస్ నెం. 255/2015

అయిలూరి రామసీత .....డిహెచ్ఆర్/వాది
మరియు
శీలం పుల్లారెడ్డి (డైడ్) మరియు ఇతరులు
.... జెడిఆర్స్/ప్రతివాదులు

పై నెంబరు ఇ పి షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ తాలూకు స్థిరాస్థిని పై నెంబరు గల దావాలో డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్థిని ది. 30-10-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట వేలము జరిపించుటకు వాయిదా వేసియున్నారు. కావలసిన వారు వేలం పాటలో పాల్గొని వేలం పాడుకొనవచ్చును.

వేలం కావలసిన స్థిరాస్థి వివరము

యన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తిరువూరు మండలం, గానుగపాడు రెవిన్యూ జి-కొత్తూరు గ్రామంలోని ఆర్ యస్ నెం.537/2 దాఖలా య. 0-10 సెంట్ల ఇండ్ల స్థలము, అందుగల డోర్ నెం.5-54, అసెస్మెంట్ నెం. 180 దాఖలా రేకుల ఇంటికి హద్దులు.
తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు
దక్షిణం : రోడ్డు
పడమర : శీలం సూర్యనారాయణరెడ్డి గారి ఇల్లు
ఉత్తరం : యరమల బూసిరెడ్డి

// కోర్టు ఉత్తర్వుల ప్రకారం//

డిహెచ్ఆర్ విలువ రూ.3,00,000/- లు
అమీనా విలువ రూ.4,00,000/-లు
వేలం తేది. 30-10-2025

చింతల వెంకటరెడ్డి,అడ్వకేట్
తిరువూరు, యన్.టి.ఆర్ జిల్లా
సెల్ నెం. 9440764148

జపాన్ రెసిడెన్స్ కార్డ్స్ పోయినవి

గుంటూరు జిల్లా, పొన్నూరు, మొల్లావారి వీధి, డోర్ నెం. 2-4-31/1 వాస్తవ్యులు షేక్ ఆరిఫ్ హుస్సేన్ గారి భార్య షేక్ రెహన గృహిణి అను నేను తెలుపునది ఏమనగా... నా భర్త షేక్ అరిఫ్ హుస్సేన్ జపాన్ దేశంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేయు చున్నారు. మాకు ఇద్దరు కుమారులు. మా కుటుంబం జపాన్ దేశంలో Post Code 340-0053 SAITAMA KEN, SOKA CITY, ASAHICHO 3-3-16 ASHI DANCHI 304 చిరునామానందు నివాసం ఉంటున్నాము. షేక్ రెహన (వయస్సు 40 సం॥) అను నాకు **UH95387733EA,** నా పెద్దకుమారుడు షేక్ అయాన్ హుస్సేన్ (13 సం॥) **UH39683579EA**, నా ద్వితీయ కుమారుడు షేక్ హస్నైన్ (11 సం॥లు) **UH78820405EA** నెంబర్లు కలిగిన జపాన్ రెసిడెన్స్ కార్డ్స్ కలిగివున్నాము.
మా కుమారులకు సెలవులు కారణంగా నేను నా కుమారులు కలిసి జులై 2025లో జపాన్ దేశం నుండి ఇండియా వచ్చి ఉయ్యూరులో డోర్ నెం.9-274, స్వాతి టైలర్ బజారు వాస్తవ్యులైన మా బావగారు అబ్దుల్ జబ్బార్ గారి ఇంటి వద్ద ఉంటున్నాము. ది.01-09-2025 తేదీన పైన తెలిపిన 3 జపాన్ రెసిడెన్స్ కార్డులు వాలెట్‌లో పెట్టుకొని ఉయ్యూరులో డి.కె. సూపర్ మార్కెట్, మరికొన్ని షాపింగ్‌లకు వెళ్ళగా దారిలో నా వాలెట్ ఎక్కడో జారి పడిపోయినది. తిరిగి వెళ్ళి ఆ షాపులలో వెతికియున్నాను. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలుపగలరని కోరుతున్నాను.

ఇట్లు
షేక్ రెహన, డోర్ నెం. 9-274,
స్వాతి టైలర్ బజారు, ఉయ్యూరు-521165
సెల్ నెం.8522039239, 9948979129

In The Court of The Civil Judge (Senior Division) Kavali.
I. A. No.81/2025
OS NO.25/2016

Between :
B.V. Satishkumar - Petitioner / Plaintiff
Vs
A. H.S. V. Prasad, S/o **A. V. Apparao,** Joint. Managing Director, M/S Agrigold farm Estate India PVT LTD.Vijayawada.
- Respondent / Defendent

To,
A. H. S. V. Prasad, S/o **A. V. Apparao,** Joint. Managing Director, M/S Agrigold farm Estate PVT LTD. D.No.40-6-3, Flot No.6, Nimmagadda Somasankara Rao Street, Old Revenue Colony, Labbipet, MG.Road, Vijayawada -10.

రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసు

ఈ నంబరున పిటిషనర్ / వాది, రెస్పాండెంట్ /ప్రతివాది అగు మీపై ఈ నంబరు పిటిషన్ దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే.18-09-2025ది.** కి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ దినం **పగలు 10.30.గం. లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై, మీకు గల అక్షేపణలు తెలుపు కొనవల్సి ఉన్నది. హాజరు కాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

ఇట్లు,
శ్రీ కలికి శ్రీనివాసులు రెడ్డి,
పిటిషనర్ /వాది తరుపు న్యాయవాది,
కావలి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

రోడ్డు పనులు పూర్తి చేయాలని పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : ఆగిపోయిన గన్నవరం-ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు అభివద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర నిర్వహించారు. గొల్లలపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర బీబీ గూడెం మీదుగా గన్నవరం వరకు సాగింది. గొల్లనపల్లి ఊరు బయట చెరువు వద్ద రోడ్డుపై పడిన పెద్ద గోతుల వల్ల ద్విచక్ర వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను వేదిక నాయకులు పరిశీలించారు. అదేవిధంగా బిబి గూడెం వద్ద రోడ్డు పై పెద్ద గోతులు పడటాన్ని స్థానికులు చూపారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక జిల్లా నాయకులు కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం గన్నవరం నుండి ఆగిరిపల్లి రోడ్డు కు రూ.29 కోట్ల తో విస్తరణ పనులు చేపట్టారని, కాంట్రాక్టర్ యలమంచిలి వెంకటరత్నం పనులు ప్రారంభించి గొల్లనపల్లి లో 100 మీటర్లు సీసీ రోడ్డు వేసి 300 మీటర్లు బీటీ రోడ్డు వేశారన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఒకవైపు డ్రైనేజీ కట్టకుండా నిలుపుదల చేశారని చెప్పారు. గ్రామం బయట నుండి మిగిలిన రోడ్డు వేయకపోవడంతో గుంతలు పడి ప్రయాణికులు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే భయపడుతున్నారని వివరించారు. ప్రజా వేదిక మండల నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, ప్రజా వేదిక నాయకులు చాగంటిపాటి వెంకటేశ్వరరావు, నాయకులు వెంగళ రంగారావు, వెంగళ శివయ్య,కట్టవరపు బెనర్జీ, యల్లమదల చిన్న కోటయ్య, చాగంటిపాటి అశోక్ కుమార్, పులపాక బాబు, చంటి, వెంకటరత్నం, రంగారావు, తాతబ్బాయి, సూరగాని సాంబశివరావు, ఉడత రామకృష్ణ, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతుడు రామదాసు

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి నిమ్మకూరు బెల్ కంపెనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. నిమ్మకూరుకు చెందిన చిగురుపాటి రామదాసు మల్లికార్జున రావులు నుంచి పామర్రు వైపు వస్తూ నిమ్మలూరుకు వెళ్లే ప్రయత్నంలో మోటార్ బైక్ ను వెనుక నుండి కారు ఢీకొనడంతో జరిగిన ఈప్రమాదంలో నిడుమోలు గ్రామానికి చెందిన చిగురుపాటి రామదాసు(68) ఘటనా స్థలంలోని మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన మల్లికార్జునరావు అనే వ్యక్తిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పామర్రు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ ట్రైనీ ఎస్సై సత్య కళ రైటర్ శివయ్య సంఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం

ఘనంగా కృష్టా కళా ఉత్సవ్-2025 వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలోని డైట్ కళాశాలలో గురువారం ఉమ్మడి కృష్టాజిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఘనంగా జరిగాయి. డైట్ ప్రిన్సిపాల్ కె.లక్ష్మినారాయణ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కళా ఉత్సవానికి ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 55 మండలాల నుండి 242మంది జిల్లా పరిషత్, గవర్నమెంట్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల నుండి 9, 10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. గాత్ర సంగీతం, వాద్య సంగీతం, నత్యం. నాటకం. దశ్య కళలు, సాంప్రదాయ కథల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ ఉత్సవం విద్యార్థుల నుండి సామాజిక ఆర్థిక భాషా భిన్నత్వాల మధ్య ఏకత్వ భావన పెంపొందించిందని డైట్ ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ తెలియజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ, కన్సోలేషన్ బహుమతులను ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాల రూపంలో అందించారు. అధ్యాపకులు వినయ్‌కుమార్, మోహినీకుమారి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి. వెంకట రవి బాబు డిమాండ్ చేశారు. గురువారం డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి తహసిల్దార్ కే వెంకట శివయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి బాబు మాట్లాడుతూ మెమో 57 అమలు చేసి, అర్హత గల ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు దాసరి శివప్రసాద్, టీచర్లు సావిత్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి కనకారావు, డి పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎస్ పెరుమాళ్ళు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గన్నవరంలో...



అవనిగడ్డలో...

సీతారాం ఏచూరికి ఘన నివాళి



ప్రజాశక్తి-చల్లపల్లి : సిపిఎం అగ్ర నేత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సంస్కరణ సభ స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. సీనియర్ నేత మహమ్మద్ బాబు సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థి నాయకుడిగా రాజకీయాలలో ప్రవేశించి అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని ఏచూరి సేవలు కొనియాడారు. సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సభ్యులు బళ్ళా వెంకటేశ్వరరావు, కె.బాబురావు, లంకపల్లి సత్యం, నారం శివలీల, కలపాల దానయ్య,, గోళ్ళ సాంబశివరావు, గొరిపర్తి గోపాలం పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్లు పరిశీలన



ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దుర్గగుడి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాలలో గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, పోలీస్ అడిషనల్ ఎస్పీ రామకష్ణ, వెస్ట్ ఏసీపీ దుర్గారావు, దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్‌తో కలిసి వినాయకుడి గుడి, సీతమ్మ వారి పాదాలు స్నాన ఘాట్లు ప్రాంతాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. దసరా ఉత్సవాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కొత్త హోర్డింగ్ పాయింట్లు చేపట్టాలని నిర్ణయించారు. దర్శనం క్యూలైన్లు కెనాల్ రోడ్ వినాయకుడి గుడి, సీతమ్మవారి పాదాలు, ఆర్‌ఈ చైనావాల్, టోల్‌గేట్, ఘాట్ రోడ్ మీదుగా అమ్మవారి ఆలయం వరకు విస్తరిస్తాయని దేవస్థాన అధికారులు జిల్లా కలెక్టర్‌కి వివరించారు. గతంలో ఉన్న సమస్యలను అధిగమించి, యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. క్యూలైన్లలో యాత్రికులకు తాగునీరు, పాలు, అన్నప్రసాదం అందించే ఏర్పాట్లు చేయనున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, యాత్రికుల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని పోలీసు అధికారులు వివరించారు. ఈ పర్యటనలో ఆలయ ఇంజనీర్లు కేవీఎస్‌ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలోఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో మినిమం టైమ్ స్కేల్ పై పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ చేయాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ప్రస్తుతం ఆలయంలో సుమారు 25 సంవత్సరాలుగా మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులుగా చాలీచాలని జీతాలతో పని చేస్తూ ఆలయానికి విచ్చేసే భక్తులకు విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం తమ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

యూరియా కోసం తప్పని అగచాట్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు : యూరియాకోసం రైతులు పీఏసీఎస్‌ల వద్ద క్యూలు కడుతున్నారు. గ్రామంలో సొసైటీలకు యూరియా లోడు వచ్చిందన్న సమాచారంతో ఉదయాన్నే చేరుకుని అధికారులు వచ్చేవరకు పడిగాపులు పడుతున్నారు. గురువారం కాటూరు సొసైటీకి యూరియా రావడంతో రైతులు అక్కడకు చేరుకుని వ్యవసాయ అధికారులిచ్చే టోకెన్ల కోసం క్యూలో నిలుచున్నారు. సొసైటీకి 25 టన్నులు యూరియా రాగా తొలుత 150 మందికి టోకెన్ ఇవ్వడంతో టోకెన్లు అందని రైతులు ఆందోళన చేపట్టారు. తమకు ఇంతవరకు ఒక కట్ట యూరియా కూడా ఇవ్వలేదని, తీసుకున్న వాళ్లే తీసుకుంటున్నారని, పలుకుబడి కలిగిన వాళ్లకు కావలసినంత యూరియా ఇస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాకు ఉన్నంత వరకు అందరికి సర్దుతాము, ఆందోళన చెందవద్దని తహసీల్దార్ సురేష్ కుమార్ వ్యవసాయ సహాయ కురాలు మణిమాల నచ్చచెప్పి శాంతింపచేశారు. కాగా టోకెన్లు తీసుకున్న వారికి వేలిముద్ర తీసుకునేందుకు మధ్యాహ్నం వరకు ఐడీ రాకపోవడంతో రైతులు ఐడీ ఎప్పుడు వస్తుంది, మాకెప్పుడు యూరియా ఇస్తారో అని నిట్టూర్చుతూ అసహనంతో వేచి ఉన్న పరిస్థితి నెలకొంది. పలుకుబడి ఉపయోగించి తీసుకున్న వారు రెండు రోజుల తరువాత రూ.540కు అమ్ముకుంటున్నారని కొందరు రైతులు ఆరోపించారు.



ముగ్గురు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అతిసార రోగులకు ముగ్గురు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. బాధితుల రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపారు. శుక్రవారం సాయంత్రానికి రిపోర్టులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ, సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమ మహేశ్వరరావు, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పరామర్శించారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

కిడ్నీ సమస్య వచ్చింది : గౌసియా బేగం

నేను శనివారం నుండి తీవ్ర వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నాను. మందులు వాడినా తగ్గలేదు. బుధవారం రాత్రి ప్రభుత్వాస్పత్రికి వచ్చాను. ఇక్కడ చికిత్స అందించారు. కొద్దిగా పరవాలేదు. అయితే కిడ్నీ సమస్య ఉందని వైద్యులు చెప్పారు.

ఇంకా తగ్గలేదు : దగ్గు బాజీ

న్యూ ఆర్‌ఆర్‌పేటలో ఉంటున్న నేను మంగళవారం ఉదయం నుండి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నాను. బుధవారం సాయంత్రం ప్రభుత్వాస్పత్రికి వచ్చాను. సెలైన్ ఎక్కించి మందులు ఇచ్చారు. ఇంకా తగ్గలేదు. మా ఇంటివద్ద మంచినీరు మురికిగా వస్తున్నాయి.అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు.

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చింతలపూడి



కైలేకు పుష్పగుచ్చం అందిస్తున్న గవాస్కర్ రాజు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామానికి చెందిన చింతలపూడి గవాస్కరరాజు నియమితులయ్యారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలను జారీ చేసింది. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తనను నియమించడం పట్ల గవాస్కరరాజు పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌ను గురువారం పామర్రులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి తనవంతు పాటుపడతానని ఆయన పేర్కొ న్నారు. గవాస్కర్ రాజు నియామకం పట్ల మండలంలోని పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



బండే శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల టిడిపి అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు కోడూరు మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం కోడూరు ప్రధాన సెంటర్లో, గొల్లపాలెం రోడ్డు సెంటర్లో, తూర్పు వైపున, కోడూరు తొమ్మిదో వార్డు, స్వతంత్రపురం, హరిపురం, దింటిమేరక, జరుగువానిపాలెం, మందపాకల, పోటుమీద, లింగారెడ్డిపాలెం గ్రామాలలో శ్రీనివాసరావును ఆహ్వానించి పూలదండలు వేసి దుశ్శాలువాతో సత్కరించిచారు. బండే శ్రీనివాసరావు నాయకత్వం వర్ధిల్లాలంటూ టిడిపి కార్యకర్తలు, అభిమానులు నినాదాలు చేశారు. సాయంత్రం కోడూరు లోని శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో కోడూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు భారీగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బ గోవర్ధన్ పాల్గొని గత 30 సంవత్సరాలుగా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కోసం చేసిన కషిని గూర్చి మాట్లాడారు. భారీగా టపాసులు కాల్చి పుట్టినరోజు వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కోడూరు మండలం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

థమ్సప్ ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కోకా-కోలా ఇండియా ఐకానిక్ బిలియన్ డాలర్ల బ్రాండ్ థమ్సప్, బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, తెలుగు సినిమా లెజెండ్ జగపతి బాబు నటించిన "బిర్యానీ ఏక్ నహీ, దో హాత్ సే ఖాతే హై" అనే తాజా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి ఎం.రామదాసు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రచారం పరిపూర్ణ బిర్యానీ అనుభవానికి ఒక గుర్తు అని అన్నారు. గత మూడేళ్లుగా ఈ బ్రాండ్ థమ్సప్‌తో బిర్యానీని ఆస్వాధించే సూక్ష్మ నైపుణ్యాన్ని తీసుకొని దానిని ఒక ప్రసిద్ధ ఆచారంగా మార్చిందని తెలిపారు. బిర్యానీతో సహజంగా ఇష్టపడే పానీయంగా ప్రారంభమైందని, దీని బలమైన ఫిజ్, ఉరుములతో కూడిన రుచితో, థమ్సప్ వైవిధ్యమైన బిర్యానీ సంస్కృతిని ఒక భాగస్వామ్య సాంస్కృతిక క్షణంగా ఉన్నతీకరిస్తుందని తెలిపారు.

సమతుల్య ఆహారంపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

శాఖాహార ఆహారంలో ప్రోటీన్‌కు సంబంధించి అత్యంత కీలకమైన మూలంగా, పనీర్ ఎల్లప్పుడూ నిలుస్తుందని గోద్రెజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్‌ఎస్ రాజు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. పనీర్ సమతుల్య పోషకాహారాన్ని నిర్ధారించడంలో ఇది అతి ముఖ్యమైన పాత్రనూ పోషిస్తుందని తెలిపారు. మాంసాహారులు అనేక రకాల ప్రోటీన్ అవకాశాలను ఆస్వాదిస్తున్నప్పటికీ, శాఖాహారులకు, పనీర్ అత్యంత ఆరోగ్యకరమైన,ప్రభావవంతమైన ఎంపికగా ఉందని తెలిపారు. ఇది రోజువారీ భోజనంలో భర్తీ చేయలేని ఆహారంగానూ నిలుస్తుందని పేర్కొన్నారు. "పనీర్ కేవలం ప్యాక్ చేయబడిన ఆహార పదార్థం కాదని, సమతుల్య ఆహారంలో తప్పనిసరిగా ఉండవలసిన పదార్థమని అన్నారు. సహజ ప్రోటీన్ పొందేందుకు చక్కటి మూలమని, ఒక పనీర్ ప్యాక్‌లో దాదాపు ఆరు గుడ్ల విలువైన ప్రోటీన్ లభిస్తుందని అన్నారు. ఈ న్యూట్రిషన్ వీక్‌లో, పనీర్‌ను కేవలం ఒక పదార్థం కంటే ఎక్కువగా గోద్రెజ్ జెర్సీ వేడుక జరుపుకుంటోందని పేర్కొన్నారు.

కార్మికులంతా పనిబంద్‌లో పాల్గొనాలి : సిఐటియు



ప్రజాశక్తి-చందర్లపాడు

నిర్మాణ కార్మికులంతా పని బంద్ చేసి ఈ నెల 15న విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, చందర్లపాడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తోట రామారావు పిలుపునిచ్చారు. చందర్లపాడు బస్టాండ్ సెంటర్లో లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పనిచేయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లైమ్‌లు చెల్లించాలని, ప్రభుత్వం వాడుకున్న బోర్డు నిధులను తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈ నెల 15న జరగనున్న లేబర్ కమిషనర్ ముట్టడి కార్యక్రమంలో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులంతా పనిబంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు శివారెడ్డి, లాల్, సుభాని,అమీర్ భాష, మౌలాలి జాన్మియా పాల్గొన్నారు.

ఐఐఎఫ్‌ఎల్ గోల్డ్ లోన్‌తో కలల సాకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కలలు సాకారం చేసుకోవడానికి అత్యంత సులభంగా గోల్డ్ లోన్ లభించునని ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ బిజినెస్ హెడ్ మనీష్ మయాంక్ తెలిపారు. నగరంలోని ఐఐఎఫ్‌ఎల్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 'సప్నా ఆప్కా, గోల్డ్ లోన్ హుమారా' అనే నినాదంతో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లక్షలాది మంది భారతీయుల విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా నిలిచిందన్నారు. వ్యక్తుల ఆకాంక్షలను, న్యూ ఇండియా వద్ధిని నడిపిస్తున్న ఎంఎస్‌ఎంఈల ఆశయాలను గుర్తించామన్నారు. సులభమైన ఆర్థిక పరిష్కారాలు అందించడం ద్వారా ఈ వేగాన్ని మరింత పెంచేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. సరళమైన, పారదర్శకమైన ప్రక్రియ ద్వారా వేగవంతమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. కస్టమర్లు కనీస పత్రాలతో అదే రోజున నిధులను పొందవచ్చన్నారు. రుణం ఆకర్షణీయమైన, పోటీ వడ్డీ రేట్లను, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉండే సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలను కలవన్నారు. కస్టమర్లు విద్య, ఆరోగ్య అవసరాలు, చిన్న వ్యాపారాల విస్తరణ, ఎంఎస్‌ఎంఈలకు మద్దతు వంటి వ్యక్తిగత, వత్తిపరమైన, వ్యాపార అవసరాలను సులభంగా తీర్చుకోవచ్చని తెలిపారు.

వైసిపి నేతలపై కేసులు నమోదు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామలో వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమంలో పోలీసులపై దౌర్జన్యం చేసి విధులకు ఆటంకం కలిగించారని ఎఎస్‌ఐ రవి కుమార్ ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులపై కేసులు నమోదు చేశారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నప్పటికీ వైకాపా నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారని, అడ్డగించిన పోలీసులను నెట్టుకుంటూ అరాచకం సృష్టించారని పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్నారు. యూనిఫాంలో ఉన్న తనపై దౌర్జన్యం చేసినట్లు ఎఎస్‌ఐ రవికుమార్ ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, తదితరులపై కేసులు నమోదయ్యాయి.

కెమికల్ కర్మాగారంలో ప్రమాదం

కార్మికునికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామ సమీపంలో గల ఒక ప్రముఖ కెమికల్ కర్మాగారంలో బుధవారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. బాయిలర్‌లో పని చేసే కార్మికుడికి గాయాలయ్యాయి. కుడి చేతి వేళ్ళు నుజ్జునుజ్జు అయ్యింది. గాయపడిన క్షతగాత్రుడిని వెంటనే జగ్గయ్యపేట ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించినట్లు తెలుస్తోంది. బాధితునికి జగ్గయ్యపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించిన అనంతరం కార్మికుడిని యాజమాన్యం ఇంటికి పంపించినట్లు సమాచారం. భాదితునితో పాటు మరి కొందరు ప్రమాదానికి గురైన్నట్లు, యాజమాన్యం తప్పులను కప్పిపుచ్చుకునేలా ప్రమాదాని గోప్యంగా దాచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం వివరాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



యుఇఇయు నగర మహాసభను విజయవంతం చేయాలి

విజయవాడ : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) విజయవాడ టౌన్ డివిజన్ 5వ మహాసభను జయ ప్రదం చేయాలని యూనియన్ డివిజన్, రీజనల్ కార్యదర్శి జి.కనకలింగేశ్వరావు తెలిపారు. మహాసభ జయప్రదాన్ని కాంక్షిస్తూ గురువారం గవర్నర్‌పేట సెక్షన్ ఆవరణలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, సెక్షన్ కార్మికులు సాయి, గోవర్ధన్, మల్లికార్జున్, మౌలాలీ పాల్గొన్నారు.

కిస్తీ కట్టలేదని ఇంటికి తాళం

ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు

ప్రజాశక్తి-గన్నవరం,గుడివాడ

ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు పెరిగిపోతున్నాయి. వీటిపై నియంత్రణ లేకపోవడంతో పేదల జీవితాలతో ఆటలాడుతున్నారు. అప్పు కిస్తీ సక్రమంగా కట్టలేదని ఇంటికి తాళం వేసిన సంఘటన గన్నవరం మండలం కొండపావులూరు శివారు కట్టుబడిపాలెంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుడివాడలోని ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ ఆస్తి కాగితాలు పెట్టుకుని అప్పులు ఇస్తోంది. ఈ కంపెనీలో కట్టుబడి పాలెం గ్రామానికి చెందిన దళితుడు కూచిపూడి రాజ్ కుమార్ రెండేళ్ల క్రితం మూడు లక్షల రూపాయలు లోన్ తీసుకున్నాడు. ప్రతి నెలా రూ.8,673 చొప్పున 60 నెలలు కట్టాలి. ఐదు సంవత్సరాలకు రూ.5,20,380 చెల్లించాల్సి ఉంటుంది. అంటే అసలు మూడు లక్షలు అయితే వడ్డీ రూ.2,20,380 అవుతుంది.



బాధితుడు రాజ్‌కుమార్

కిస్తీలు సక్రమంగా కడితేనే ఆ వడ్డీ. పెండింగ్ పెడితే వడ్డీకి చక్ర వడ్డీ పడుతుంది. అయితే రాజ్‌కుమార్ ఆగస్టు నెలలో కిస్తీ సొమ్ము కట్టలేకపోవడంతో కంపెనీకి చెందిన శ్యామ్ అతని ఇంటికి తాళం వేసి వెళ్లిపోయాడు. వేరే చోట నగదు సమకూర్చుకుని ఈ నెల 7న కిస్తీ సొమ్ము కట్టాడు. అయినా ఇంటి తాళాలు తీయకుండా కంపెనీ ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితుడు చెప్పారు. ఈ నెల కిస్తీ కూడా కడితేనే తాళం తీస్తామని చెబుతున్నారని, దీంతో తన కుటుంబం వేరొక చోట తలదాచుకోవాల్సి వస్తుందని వాపోయాడు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ శ్యామ్ సెలవులో ఉండటంతో ఇంటి తాళం తీయడానికి వీలు కాలేదని, అతను వచ్చిన తర్వాత మాట్లాడి తాళం తీపిస్తామని ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ దాస్ చెబుతున్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు

2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తిరువూరు తహశీల్దార్ ఉదయభాస్కరరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు, పోలీసులు, గ్రూప్-1, -గ్రూప్ 2 ఉద్యోగులకు పాత పెన్షన్ సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధతం చేస్తామని జెఎసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు కె.మోహనరావు, రమేష్, లెనిన్ బాబు, శ్రీకృష్ణ, లావణ్య, బి.మృదుల, పి.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

బూడిద రవాణా కాంట్రాక్ట్ ఆపకుంటే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నుండి వెలువడే కాలుష్యం స్థానికులు భరిస్తుంటే బూడిద రవాణా నుండి లాభాలు స్థానికేతరులకు కట్టపెట్టడం దుర్మార్గమని పశ్చిమ ఇబ్రహీంపట్నం గ్రామస్తులతు మండిపడ్డారు. గురువారం పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎన్‌టిటిపిఎస్ ఏర్పాటుకు నాడు భూములు అందించి అభివృద్ధికి సహకరించామని, కానీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జెన్కో యాజమాన్యం తమను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి మణిరాజ్ మాట్లాడుతూ బూడిద కాలుష్యం అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. బూడిద రవాణాను ప్రవేటు సంస్థకు ఇవ్వడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, జెన్కో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తే కాలుష్యంతో ఇబ్బందిపడే స్థానిక ట్యాంకర్, టిప్పర్ యజమానులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

బ్యాంకులు అందిస్తున్న రుణ సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఎన్ ఆర్ ఎల్ ఎం జాతీయ గ్రామీణ జీవనోపాదులు మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీకాంత్ పరస్కర్ చెప్పారు. గన్నవరం మండలం మహిళా సమైక్య వెలుగు ఆఫీస్ లో గురువారం మండల సమైక్య ఈసీ సమావేశం జరిగింది. దీనిలో ఆయన పాల్గొని మండల సమైక్య ప్రగతి పనితీరుపై చర్చించారు. ముఖ్యంగా మండల సమైక్య విజన్ బిల్డింగ్ నిర్దేశాలు, లక్ష్యాలు వాటిని సాధించుకోవడానికి ఏ విధంగా సభ్యులు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలో చెప్పారు. అదేవిధంగా మండల సమైక్యలో సబ్ కమిటీలు అయినా పర్యవేక్షణ కమిటీ బ్యాంకు లింకేజీ, జీవనోపాధిల కమిటీ ఇలా నాలుగు రకాల కమిటీల పనితీరు పరిశీలించారు. ఏ సి ఎల్ పి యాన్యువల్ లైవ్లీహుడ్ క్రెడిట్ ఆక్షన్ ప్లాన్ కూడా వారు పరిశీలించారు. తర్వాత కేసరపల్లి గ్రామం నందు చరిత గ్రామైక సంఘం ఈసీ సమావేశంలో పాల్గొని అక్కడ ఈసీ సభ్యులు, కొంతమంది లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్ అధ్యక్షురాలు కే రమా, సెక్రెటరీ సుశీల, కోశాధికారి పద్మ, వైస్ ప్రెసిడెంట్ నేరజా, ఐబీ డీపీఎం సత్యభామ, ఎల్ హెచ్ డి పి ఎం సుధాకర్ పాల్గొన్నారు.







అతిసార విజృంభణ

- గంటగంటకు పెరుగుదల
- న్యూ ఆర్ఆర్‌పేటలో ట్యాక్టర్ల ద్వారా మంచినీటి సరఫరా
- పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు
- బాధితులను పరామర్శించిన కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలో అతిసార కేసులు పెరిగిపోతున్నాయి. గురువారం సాయంత్రం తానికి కేసుల సంఖ్య వందకుపైగా ఉంది. ఆ ప్రాంతంలో ఎక్కడచూసినా వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న వారే కనిపిస్తున్నారు. అక్కడ పరిస్థితి హృదయ విదారకరంగా, ఆందోళనకరంగా ఉంది. గంటగంటకు అతిసార కేసులు పెరుగుతున్నాయి. ప్రతి ఇంట్లో ఇద్దరు ముగ్గురు బాధితులు మంచం పట్టారు. బాధితులను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి, కేర్ అండ్ షేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి తరలిస్తున్నారు. కేర్ అండ్ షేర్ పాఠశాల శిబిరంలోని బాధితుల్లో కొంతమందిని మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్‌లలో ప్రభుత్వాస్పత్రికి తరలిస్తున్నారు. మరికొంత మంది బాధితులు నేరుగా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తు_న్నారు. వాంతులు, విరోచనాలతోపాటు తలనొప్పి, జ్వరం, కాళ్ల పీక్కుపోవటం, వళ్లు నొప్పులు, నీరసం తదితర అనారోగ్య సమస్యలతో బాధితులు కేర్ అండ్ షేర్‌లోని ఉచిత వైద్య శిబిరానికి వస్తున్నారు. శిబిరం వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన ఉచిత మందుల పంపిణీ కౌంటర్ వద్ద బాధితులు బారులు తీరి ఉంటున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం మధ్యాహం వరకు సుమారు 100 మందికిపైగా మందుల కోసం వచ్చినట్లు ఎఎన్ఎంలు తెలిపారు. 33 మంది జిజిహెచ్‌లో, మరో 10 మంది వరకు కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో అతిసార కేసులకు వైద్యచికిత్సలు అందిస్తున్నట్లు విఎంసి ప్రజారోగ్య విభాగం అధికారులు వివరించారు. విజయవాడ నగర పాలక సంస్థ వాటర్ ట్యాంక్ నుండి పైపుల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి కాలుష్యం కారణంగా అతిసార ప్రబలినట్లు భావిస్తున్నారు. పైపులైన్ల లీకేజి కారణంగా మురుగునీరు చేరినట్లు ఫుడ్‌సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. అతిసారకు కారణాలు తెలియాల్సి ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు అంటున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా : మరోవైపు కేర్ అండ్ షేర్ వైద్య శిబిరం పక్కనే ఉన్న మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి పైపుల ద్వారా జరిగే మంచినీటి సరఫరాను నగరపాలక సంస్థ అధికారులు నిలుపుదల చేశారు. ట్యాంకర్ల ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్నారు. వీధుల వెంట బ్లీచింగ్ పిచికారీ చేస్తున్నారు. ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి పరిస్థితి మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నారు.

ఇంటింటికీ సర్వే : అతిసార సోకిన న్యూ ఆర్ఆర్‌పేట పరిసర ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ వైద్య ఆరోగ్యశాఖ, విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు. అతిసారతో బాధపడుతున్న వారిని వైద్య శిబిరాలకు తరలిస్తున్నారు. మంచినీటి నమూనాలను కూడా సేకరిస్తున్నారు.

కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ పర్యటన

విజయవాడ ప్రభుత్వాస్పత్రి, కేర్ అండ్ షేర్ వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులను కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, వైద్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి గురువారం పరామర్శించారు. బాధితులు అందిస్తున్న వైద్యసేవల గురించి కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వారికి వివరించారు. అతిసార ప్రబలిన ప్రాంతంలో వివరాలు సేకరించి సర్వే చేయాలని, అతిసార నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వీరపాండియన్ అధికారులను ఆదేశించారు. విఎంసి కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుహాసిని, విఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి డాక్టర్ కె.అర్జున్‌రావు వైద్యసేవలను పర్యవేక్షిస్తున్నారు.

అతిసార బాధితులను పరామర్శించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - విజయవాడ : అతిసార ప్రబలిన న్యూ రాజరాజేశ్వరి పేటలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గురువారం పర్యటించారు. పరిస్థితిని పరిశీలించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబింరలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. అతిసార ప్రబలడానికి గల కారణాలపై డిఎంహెచ్ఒ డాక్టర్ సుహాసిని, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఆ తర్వాత విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అతి సార కేసుల విషయంలో వదంతులు నమ్మొద్దన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అతిసార కేసులు వచ్చిన వెంటనే మున్సిపల్, వైద్య ఆరోగ్య అధికారులు, ప్రజాప్రతి నిధులు వెంటనే స్పందించారని చెప్పారు. ఇప్పటికే చాలా మందికి వాంతులు, విరేచనాలు తగ్గాయన్నారు. ఆస్పత్రి నుండి మరికొంత మంది డిశ్చార్జి అవుతు న్నార న్నారు. ఇప్పటికే ఒకసారి మంచి నీటి నమూనాలను పరీక్షించారని, ఎలాంటి సమస్యా లేదని తేలిందని అన్నారు. తాగునీటి పైప్‌లైన్లలో ఎక్కడైనా మురుగు నీరు కలుస్తుందే మోననేది కూడా పరీక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర పాల్గొన్నారు.

11 వార్డు సచివాలయాలకు ప్రత్యేక అధికారులు

మొత్తం అతిసార కేసులు	**122**
చికిత్స పొందుతున్నవారు	**61**
చికిత్స పొంది డిశ్చార్జయిన వారు	**61**

న్యూ రాజరా జేశ్వరి పేటలో గురువారం రాత్రికి మొత్తం 122 అతిసార కేసులు నమోదయ్యాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వీరిలో 61 మంది ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుని డిశ్చార్జి అయ్యారని తెలిపారు. ప్రస్తుతం 61 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. న్యూ ఆర్ఆర్ పేటలో అతిసారను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు 11 వార్డు సచివాలయాలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య చర్యలు, అవసరమైన వారికి చికిత్స, సౌకర్యాల కల్పన, గర్భిణులు, వృద్ధులు, చిన్నారులపై ప్రత్యేక దష్టి, దష్టిసారించి నిరంతరం పరిస్థితులను వీరు పర్యవేక్షిస్తారని తెలిపారు. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయానికి కూడా కృషి చేస్తారని తెలిపారు.

సమగ్ర విచారణ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్
- బాధితులకు సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ : నీటి కాలుష్యం, అతిసార వ్యాప్తిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు డిమాండ్ చేశారు. మతుల కుటుంబాలకు రూ.10 లక్షల మేర ఆర్థిక సహాయం అందించాలని, ఇప్పటికే ప్రైవేటు వైద్యం పొందిన వారి ఖర్చులను ప్రభుత్వం భరించాలని, బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. అతిసార రోగులను గురువారం బాబూరావుతోపాటు సిపిఎం నగర నేతలు బి రమణరావు, కె.దుర్గారావు, పి.కష్ణ తదితరులు గురువారం పరామర్శించారు. అక్కడికి వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి సమస్యలను వివరించారు. నీటి కాలుష్యం వల్లే అతిసార ప్రబలినట్లు ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. మంచినీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, కొత్త పైప్‌లైన్లు వేయాలని కోరారు. గత ఏడాది విజయవాడ మొగల్రాజపురం, పాయకాపురం తదితర ప్రాంతాల్లో అతిసారతో 10 మందికిపైగా మరణించారని, వందలాది మది అనారోగ్యం పాలయ్యారని, అయినా ప్రభుత్వం, నగరపాలక సంస్థ గుణపాఠం నేర్చుకోలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం, విఎంసి పాలకపక్షం నైతిక బాధ్యత వహించాలని, బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొద్దిరోజుల నుండి వాంతులు, విరోచనాలతో అనేకమంది ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వం, విఎంసి బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు స్పందించలేదన్నారు. పైపెచ్చు మరణాలు లేవని, మంచినీటి కాలుష్యం లేదని యంత్రాంగం, ప్రభుత్వం బకాయించడం శోచనీయమన్నారు. ఆహార కల్తీ వల్ల అతిసార ప్రబలిందని తప్పుదారి పట్టించడం తగదన్నారు. రోగులసంఖ్య పెరుగుతున్నా తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది, బెడ్లను ఏర్పాటు చేయడంలోనూ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వాస్పత్రి, తాత్కాలిక వైద్య శిబిరాల్లో చికిత్స పొందుతున్న వారిని వీలైనంత త్వరగా డిశ్చార్జి చేసి రోగుల సంఖ్యను తక్కువగా చూపించాలని ప్రయత్నించటం గర్హనీయమన్నారు. గత కొద్ది రోజులుగా నీటి రంగు మారటం, కలుషితనీరు రావడంపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. వ్యాధి ప్రబలిన తర్వాత హడావుడి చేయడానికే పరిమితం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, మంచినీటి సరఫరా విభాగంలో సిబ్బంది తగ్గిపోయారని, పైప్‌లైన్లు, కనెక్షన్లు పెరిగినా సిబ్బందిని పెంచడం లేదని అన్నారు. ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా తదితర శాఖల మధ్య సమన్వయం లేదన్నారు. బుడమేరు వరదలు వచ్చిన తర్వాత పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, కాల్వలు పూడుకుపోయాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందని అన్నారు. దోమల ఉధృతి పెరిగిందన్నారు. అయినా ప్రభుత్వం, నగరపాలక సంస్థలో చలనం లేదని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిం చడం లేదని విమర్శించారు. ఈ పర్యటనలో సిపిఎం నాయ కులు పీర్ సాహెబ్, టి శ్రీనివాస్, మొహిద్దీన్ పాల్గొన్నారు.




రోగులను పరామర్శిస్తున్న మల్లాది విష్ణు


రోగులతో నిండిపోయిన ప్రాంగణం


బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది


రోగుల కోసం సిద్ధం చేస్తున్న బెడ్లు



సరిహద్దు దాటుతున్న ఇసుక

- నందిగామ ప్రాంతం నుంచి తెలంగాణాకు తరలింపు
- కొరవడిన అధికారుల నిఘా



పట్టుబడిన ఇసుక లారీ

ప్రజాశక్తి- నందిగామ

పేదలకు అందాల్సిన ఉచిత ఇసుక పథకం పక్కదారిపడుతోంది. నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రతి రోజు పదుల సంఖ్యలో లారీలను తెలంగాణా బోర్డర్ దాటించేస్తున్నారు. దీంతో నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాతో కొందరికి కాసుల వర్షం కురిస్తుంది. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో కృష్ణా, మున్నేరు, పాలేరు నదుల వెంబడి మూడు మండలాల్లో సహజ సిద్ధంగా రేవులలో ఇసుక లభ్యమౌతుంది. జగ్గయ్యపేట మండలానికి సరిహద్దుగా తెలంగాణ రాష్ట్రంలో చింతలపాలెం, హుజుర్ నగర్, కోదాడ, దొండపాడు, మేళచెరువు, నేలకొండపల్లి మండలాలు, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకి తెలంగాణ సరిహద్దుగా బోనకల్లు, మధిర తదితర మండలాలు ఉన్నాయి. తెలంగాణాకి చేరుకోవాలంటే జగ్గయ్యపేట నియోజకవర్గ సరుహద్దుగా సుమారు 15 నుండి 20కిలో మీటర్లలోపు వివిధ రకాలుగా రహదారులు ఉన్నాయి. ఇసుక అక్రమార్కులు పోలీసుల కళ్లు కప్పి జగ్గయ్యపేట ప్రాంతం నుండి తెలంగాణాకి దొడ్డిదారిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ దందా వెనుక జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన అధికార పార్టీకి చెందిన నేతలు ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల మండలాలలో ఇప్పటికే వీరిలో కొంతమందిపై ఇసుక అక్రమ తరలింపుపై కేసులు నమోదైనట్లు సమాచారం. ఈ నెల 3న ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని హుజుర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. దీని ఆధారంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో ఇసుక అక్రమార్కులను గుర్తించి విచారించగా.. కొన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నకిలీ స్టాంపులు, పత్రాలు వెలుగు చూశాయి. ఈ విషయాన్ని హుజుర్ నగర్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా బహిర్గతం చేశారు. ఈ అక్రమ ఇసుక రవాణా వెనుక, నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపుల వ్యవహారంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో ఇంకొందరు ఉన్నట్లు తెలిసింది. పూర్తి విచారణ అనంతరం హుజుర్‌నగర్ పోలీసులు వారిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. జగ్గయ్యపేటలో పోలీసు యంత్రాంగం నిఘాను పటిష్టం చేయకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజల నుండి వినికిడి. ఇప్పటికైన అక్రమంగా ఇసుక తరలింపుపై పోలీసులు ఉక్కుపాదం మోపి, ఇసుక అవసరమైన జగ్గయ్యపేట ప్రజలందరికి ఉచితంగా పూర్తి స్థాయిలో అందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కండక్టర్ నిజాయితీ

- పోగొట్టుకున్న గొలుసు ప్రయాణీకురాలికి అందజేత

ప్రజాశక్తి - తిరువూరు

బస్సులో పోగొట్టుకున్న రూ.3 లక్షల విలువైన బంగారు గొలుసును కండక్టర్ భద్ర పరిచి ప్రయాణికురాలకి అందజేసిన సంఘటన తిరువూరు బస్టాండ్‌లో చోటుచేసుకుంది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 9.30 గంటలకు తిరువూరు నుండి విజయవాడ వెళుతున్న బస్సులో ప్రయాణిస్తున్న పుప్పాల అంజమ్మ మైలవరం బస్టాండ్‌లో దిగింది. కొద్దిసేటి తరువాత మెడలో గొలుసు లేకపోవడంతో మైలవరం బస్ స్టాండ్ కంట్రోలర్ కు ఫిర్యాదు చేసింది. కంట్రోలర్ వెంటనే బస్సు కండక్టర్‌కు ఫోన్ చేసి చెప్పటంతో ఆయన ఆమె కూర్చున్న సీటు పరిసరాలను పరిశీలించారు. గొలుసు దొరికిన విషయాన్ని కంట్రోలర్‌కు చెప్పారు. ఈ విషయం తిరువూరు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రయాణికురాలికి గోలుసు అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్ పామర్తి వెంకటేశ్వరరావును, డ్రైవర్ సత్యనారాయణకు ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపింది. కండక్టర్ నిజాయితీని మేనేజర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బగీషా, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిరుల పాఠశాల విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం దివ్యాంగుల పాఠశాల నుండి విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. అనిగండ్లపాడు గ్రామానికి చెందిన సన్ని పుట్టుకతో చెవిటి, మూగ కావడంతో ఇబ్రహీంపట్నం గ్రామంలోని దివ్యాంగుల సంస్థలో తల్లిదండ్రులు చేర్చారు. ఈ క్రమంలో పాఠశాల నుండి విద్యార్థి అదృశ్యమైయాడని పాఠశాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు గురువారం ఆందోళనకు చేశారు. విద్యార్థిని స్కూల్ యాజమాన్యం దండించడం వల్లే విద్యార్థి అదృశ్యమయ్యారని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి : పిఆర్‌టియు

ప్రజాశక్తి-వత్సవాయి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భతి 30 శాతం ప్రకటించాలని పిఆర్టియు డిమాండ్ చేసింది. వత్సవాయి మండలంలో వివిధ పాఠశాలలను గురువారం పిఆర్టియు నేతలు సందర్శించారు. ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు నారాయణరావుతో కలిసి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతలు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషను వెంటనే నియమించాలని, కమిషన్ నివేదికలు వచ్చేంతలోపు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భతి ప్రకటించాలని, డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆవుల రాంబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మర్రి ప్రభాకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అద్దంకి సుధాకర్, ఓరుగు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల ఖాతాల్లో రూ.5 కోట్లు జమ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

2014 నుండి 2019 మధ్య కాలంలో నరేగా నిధులతో జగ్గయ్యపేట నియోజకవర్గం వ్యాప్తంగా నిర్మించబడిన సిమెంట్ రహదారుల కోసం గుత్తేదారులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు చివరికి తీర్చబడ్డాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇటీవల సుమారు రూ.5 కోట్లను కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమైంది. ఈ సందర్భంగా గుత్తేదారులు గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను ఆయన నివాసంలో మర్యాధపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్లూరి వెంకటేశ్వరరావు, పొందూరి శ్రీనివాసరావు, ఉమ్మనేని పుల్లారావు, వెల్ది అప్పారావు, కనపర్తి చిట్టిబాబు, మాదినేని శివ, కాటం రాములు, కొమ్మినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి గూడూరు

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం గూడూరు మండలం మల్లవోలు హైస్కూల్‌లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాత బకాయిలు చెల్లించాలని, పిఆర్సి కమిషన్ నియమించాలని,డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మొదలైన డిమాండ్లతో నిరసన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు విధులు హాజరైనారు.

పిహెచ్‌సికి బెడ్ బహూకరణ

ప్రజాశక్తి-ఘంటసాల :

ఘంటసాల మండల పరిధి లోని తాడేపల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి ఎంఈఓ మొవ్వ నాగేశ్వరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు లీలా శ్యాం ప్రసాద్, లీల రామ్ కుమార్ లు రూ 30 వేల రూపాయల విలువగల బెడ్ ను ఘంటసాల పాలెం పి హెచ్ సి కి గురువారం బహుకరించారు. నాగేశ్వరావు బంధువులు కొడాలి పిఏసిఎస్ చైర్పర్సన్ గుత్తికొండ వరప్రసాద్, మొవ్వ కోటేశ్వరావు (బాచి) ల ద్వారా పి హెచ్ సి వైద్యాధికారిని యు నిఖితా ప్రసాద్ కు అందజేశారు. కష్ణ మిల్క్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు వేమురి సాయి వెంకటరమణ, కొల్లూరి వెంకటేశ్వరరావు, పి హెచ్ సి ఫార్మసిస్ట్ పద్మ, స్టాఫ్ నర్స్ తులసి తదితరులు పాల్గొన్నారు.

కళా ఉత్సవ్‌లో నాగార్జున విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి జగ్గయ్యపేట: "కళా ఉత్సవ్"లో భాగంగా కష్ణా జిల్లా అంగలూరు ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో ఎన్‌సిఈఆర్‌టి, సర్వశిక్షాఅభియాన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీల్లో నాగార్జున హైస్కూల్ పదవ తరగతి ప్రతిభ చూపారు. క్లాసికల్ డాన్స్‌లో ఎ యశస్విని (సోలో), ఫోక్ డాన్స్‌లో ఎ లాస్య ట్రైబల్ (సోలో), డ్రాయింగ్‌లో డి నిహర్సి పాల్గొని ప్రతిభ చూపారు. ఈ ప్రదర్శనలో యశస్విని క్లాసికల్ సోలో డ్యాన్స్‌లో మూడవ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు యశస్వినికి అభినందనలు తెలిపారు.

టిడిపి సీనియర్ నాయకులు జానకీ రామారావు కన్నుమూత



ప్రజాశక్తి- నందిగామ

టిడిపి సీనియర్ నాయకులు, ఆదిమ జాతి సేవక్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చదల జానకీ రామారావు (రామయ్య) (99) గురువారం మృతి చెంఎదారు. పాత బైపాస్ రోడ్డులోని వారి కుమారుడు చదల సీతారామారావు గృహంలో ఆయన కన్నుమూశారు. రామారావుకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. జానకి రామయ్య గిరిజన హక్కుల కోసం పోరాడారు. కళ్లుముంత, గిరిజన గోడు తదితర ఉద్యమాలు చేశారు. గిరిజన గోడు అనే మాస పత్రికను ప్రారంభించి పదేళ్లపాటు సంపాదక బాధ్యతలను నిర్వహించారు. కల్లుముంత నాటక రూపాలతో గిరిజనుల్లో చైతన్యం కలిగించారు. కృష్ణా జిల్లా టిడిపికి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. మాజీమంత్రి దేవినేని రమణకు కుడిభుజంగా ఉండేవారు. జానకి రామారావు భౌతిక కాయాన్ని సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య సందర్శించి నివాళులర్పించారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, టిడిపి సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, మాజీ ఎఎంసి చైర్మన్ వాసిరెడ్డి సాంబశివరావు, ట్రైబల్స్ రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నివాళులర్పించారు.

ఎన్‌సిసి కేడెట్లు దేశ భక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గూడూరు

దేశ భక్తి సహాయ కార్య క్రమాలలో ఎన్ సి సి విద్యార్థులు ముందుండాలని లెఫ్టెంట్ కన్నల్ ఆర్.కన్నన్ అన్నారు.గురువారం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్ సి సి విద్యార్థులను సందర్శించడానికి పాఠశాలకు విచ్చేసి పాటశాల పర్యావరణన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సబార్డినేట్ భగవాన్, హవాల్దర్ టి.ధర్మారావు ప్రధానోపాధ్యాయురాలు, గొరిపర్తి విజయ్ కుమారి, పి డి లు మత్తి అరుణ, చిలుకోటి రాజేష్, ఎన్ సి సి టీం విద్యార్థులు ఇన్చార్జి ఉపాధ్యాయులు యోహాను, మూర్తి, ఎం ఎస్ ఎన్ తదితరులు పాల్గొన్నారు.

పులే-అంబేద్కర్ ట్యూషన్ పాయింట్లో క్విజ్ పోటీలు

- విజేతలకు బహుమతులు



విజయవాడ : పులే-అంబేద్కర్ ట్యూషన్ పాయింట్ మాచవరంలో టీచర్స్ డే సందర్భంగా ట్యూషన్ పాయింట్‌కు వస్తున్న తమిరి మల్లికార్జున అండ్ చంద్రమతి మున్సిపల్ హైస్కూల్లోని పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు గురువారం మాచవరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ కళ్యాణమండపంలో జరిగిన సభలో బహుమతులు అందజేశారు. ఈ సభకు ట్యూషన్ పాయింట్ నిర్వాహకులు, కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి నటరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కాంట్రాక్టు లెక్చరర్ల జీవన సమస్యలపై పీహెచ్డీ చేసిన డాక్టర్ దండు మహబూబ్ సుభాని, సుమమాల వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జం జాన్ రత్నం హాజరయ్యారు. ట్యూషన్ టీచర్ జి నివేర విజేతులైన 9, 8 ,7, 6 ,5 ,4 తరగతుల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గుడివాడ లావణ్య, వంజరపు అనూష, గుడివాడ గణేష్, గురజాల ప్రణీత్, వేమూరి విశ్వతేజ, కొప్పింటి ఉష తదితర విద్యార్థులు ప్రథమ బహుమతులను అందుకున్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని శివారు గ్రామాలలో దోమలు నిర్మూలన కోసం చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామారావు తెలిపారు. గత 6 రోజులుగా గ్రామంలో పూర్తిస్థాయిలో మండల కేంద్రంలోని అన్ని గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బీసీ హాస్టళ్లలో ఫాగింగ్ (పొగమందు) చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్-2 సిహెచ్ఓ రమణ, ఆరోగ్య శాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామంలో ఫిల్టర్ బెడ్లు పరిశీలిస్తున్న నాయకులు



తరగతి గదులు లేక వరండాలో కూర్చున్న విద్యార్థులు

పెందుర్రులో కనీస వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు తదితరులు పెందుర్రులో గురువారం పర్యటించారు. పెందుర్రులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కనీస వసతులు లేక పిల్లలు వరండాల్లో, హెడ్ మాస్టర్ రూములో కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, నాడు-నేడులో మొదలు పెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉందని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచిన వీటి పూర్తికి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. 200 సిమెంట్ బస్తాలు లేక పని ఆగిపోయిందని స్థానికులు వాపోతున్నారన్నారు. అలాగే గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 48 లక్షల రూపాయలు వ్యయం చేసి ఫిల్టర్ బెడ్లు నిర్మాణం చేశారనీ, కానీ గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వకపోవడంతో గ్రామంలోని ప్రజలు మంచినీళ్ల కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అలాగే గత ప్రభుత్వంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌లకు శంకుస్థాపన చేసినా నేటికీ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో సిబ్బందికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజీటి శ్రీనివాసరావు, మండల రైతు సంఘ కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, వెంట్రపాటి శ్యామ్, వెంట్రపాటి రాంబాబు, శ్యామల రావు తదితరులు పాల్గొన్నారు.



రంగనాయక స్వామి దేవస్థాన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం రాబర్ట్ సన్ పేటలో ఉన్న రంగనాయక స్వామి దేవాలయంలో నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. దేవాలయం పాలకవర్గ చైర్మన్గా నల్లారి వెంకటేశ్వర రావు ఇలియాస్ యేంకులు, సభ్యులుగా మండూరి రజినీ, చిన్నముత్తేవి కుమారి, నేరుసు బాలరాజు, శ్రీ రామా జ్యోతి, అన్నం స్వరాజ్య లక్ష్మి, నరహరశెట్టి వెంకట సాంబశివ రావు , కుంభ నాగమణి, గాదె శ్రీనివాసరావు, గరికపూడి నాగబాబు, ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా ముత్తేవి శ్రీనివాసాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి మాగపాటి సత్య ప్రసాద్ బాబు, ఇన్స్పెక్టర్ కగ్గా శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం పుర ప్రముఖులు గొర్రెపర్తి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఉమ్మడి కష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, కొనకళ్ళ బుల్లయ్య, పల్లపాటి సుబ్రహ్మణ్యం, అన్నం ఆనంద్, లోగిశెట్టి స్వామి పాల్గొన్నారు.



కొక్కిలిగడ్డ కోదండరాంకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం-రేపల్లె రైల్వేలైన్ కోసం నిరంతరం శ్రమించిన కొక్కిలిగడ్డ కోదండరాం సంస్మరణ సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు కొక్కిలిగడ్డ పోతురాజు మాట్లాడుతూ కోస్తా రైల్వే లింక్, మచిలీపట్నం పోర్ట్ స్థాపనకు అనేక సార్లు నిరాహార దీక్ష చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. నగరంలోని ప్రముఖులు, పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోదండరాం భార్య, కోడలు కొక్కిలిగడ్డ హేమలత, మనుమడు, మనవరాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

15న ధర్నా వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల 15వ తేదీన ఏపీ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అవనిగడ్డలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాల్ పోస్టర్లు గురువారం ఆవిష్కరించారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 15న జరిగే ధర్నాకు బిల్డింగ్ వర్కర్స్ ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి నాగేశ్వరరావు, మండల యూనియన్ కార్యదర్శి యా సం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మాదాసు కుమార్, యూనియన్ నాయకులు బండారు భూషయ్య, బండ్రెడ్డి సురేష్, రాజనాల వీరాంజనేయులు, మాదాసు చిన్న తదితరులు పాల్గొన్నారు.

బీమా అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : జనసేన క్రియాశీల కార్యకర్త అనకాపల్లి శివప్రసాద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా గురువారం 5 లక్షలు ఇన్సూరెన్స్‌ను చెక్కును జనసేన పార్టీ శ్రేణులు ఆ కుటుంబానికి అందజేశారు. రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

రణభేరి గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల కనకారావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. చల్లపల్లి యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనకారావు మాట్లాడుతూ విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించకపోగా ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే విద్యాసంస్థలను బలహీనపరిచిందని ఆరోపించారు. బదిలీలు ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ పాత స్థానాలలోనే ఉపాధ్యాయులు పనిచేయవలసిన దుస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. సిపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ గా మార్చేందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. అనంతరం రణభేరి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి. నాగేశ్వరరావుతో చల్లపల్లి, ఘంటసాల, మొవ్వ మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.



రణభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

22 నుండి దసరా మహోత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ వేదికలో ఈనెల 22 నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు 11 రోజులపాటు దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జాస్తి శ్రీధర్ తెలిపారు. గురువారం కళ్యాణ వేదికలో శ్రీధర్, జాస్తి ఫణి శేఖర్, చిమట శ్రీను, మోదుగుమూడి వేణు తదితరులు గురువారం బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. మొదటి రోజున ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు వేడుకలను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ వేడుకలను అత్యంత వైభవంగా చేయనున్నట్లు వివరించారు.



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న శ్రీధర్, సభ్యులు



జడ్‌పి హైస్కూలును సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పురిటిగడ్డ జిల్లా పరిషత్ పాఠశాల ప్లస్ ను అధికారులు గురువారం సందర్శించారు. బుధవారం మధ్యాహ్నం భోజనంలో తెల్ల పురుగులు వచ్చిన విషయాన్ని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేబీఎన్ శర్మకు చెప్పడంతో అప్రమత్తమైన ఆయన వండిన అన్నం పార వేయించి మరల అన్నం వండించి విద్యార్థులకు పెట్టారు. ఈ సంఘటనపై ఈ ఘటనపై విచారించేందుకు డిఇఓ పివిజె రామారావు ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారులు పి. వెంకటేశ్వరరావు, సుజాత, తాసిల్దార్ డి. వనజాక్షి, స్టోరేజీ మేనేజర్ శ్రీలక్ష్మి, సివిల్ సప్లై డిటి శ్రీనివాసరావు, సివిల్ సప్లై మేనేజర్ ప్రసాదరావు, ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్లు పాఠశాలను సందర్శించారు. అన్నంలో పురుగుల సంఘటనపై విద్యార్థులను,ఉపాధ్యాయులను విచారించారు. డ్యూటీ టీచర్లను, కుకింగ్ ఏజెన్సీల వారినుండి స్టేట్మెంట్ తీసుకున్నారు. బియ్యాన్ని పరిశీలించిన అధికారులు బియ్యంలో పురుగులు ఉండటంతో పాఠశాలలోని బియ్యాన్ని తీసుకెళ్లారు. శుక్రవారం నుండి భోజనం కోసం కొత్తగా బియ్యాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కల్లేపల్లి బేబీ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-తోటవల్లూరు : సమాజంలో అన్ని విషయాలలో బాలికలు జాగ్రత్తగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అన్ని అంశాలపై అవగాహన కలిగించేందుకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేవరపల్లి సెక్టార్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు ఆహార అలవాట్లు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పోక్సో చట్టం పనితీరును తెలిపారు. లింగ వివక్షత, స్త్రీ భద్రత గురించిన అనేక విషయాలను బాలికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11 నుంచి 18 సంవత్సరాల లోపు కిషోర్ బాలికలు సమాజంలో ఏ విధంగా మెలగాలో వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు బి. మేరీ సరిత, కే.మణి, ఆర్. బుజ్జి,కే.మాలతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : బాలికలు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అంగన్వాడీ సూపర్వైజర్ అనిత అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలలో బాలికలకు బాల్యవివాహాలు, గృహ హింస చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బాల్యవివాహాలతో అనర్థాలు వస్తాయని అన్నారు. అనంతరం ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలమంచిలి నాగ శివప్రసాద్, మంటాడ, తాడంకి ఎమ్మెస్కేలు నాగలక్ష్మి, అనూష, స్థానిక ఏఎన్ఎం శ్రీవిద్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యుటిఎఫ్ గుడ్లవల్లేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యుటిఎఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ నూతన అధ్యక్షు లుగా డివియం రామకష్ణ, ప్రధాన కార్యదర్శిగా కే వెంకట్రా వు గుడ్లవల్లేరు మండల కౌన్సిల్ సమావేశంలో ఎన్నికయ్యారు. ఇటీవల గుడివాడ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శిశ్రీ కే ఉమామహేశ్వర కష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు షౌకత్ హుస్సేన్ ,ప్రధాన కార్యదర్శి బి కనకారావు, గౌరవ అధ్యక్షులు లెనిన్ బాబులు హాజరవ్వగా ఎన్నికల అధికారిగా ఎన్ ప్రభాకర్ రావు , జిల్లా కార్యదర్శులు, మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు 'శ్రీ మల్లికార్జున' విద్యార్థి

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రస్థాయి అండర్ 19 ఫెన్సింగ్ పోటీలకు గన్నవరం శ్రీ మల్లికార్జున హైస్కూల్ విద్యార్థి మానికొండ సాయి ప్రశాంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్. మాధవీలత తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడ కష్ణలంక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఈ నెల 10 వ తేదీన జరిగిన ఉమ్మడి కష్ణాజిల్లా అండర్ 19 ఫెన్సింగ్ సాబర్ విభాగంలో మానికొండ సాయి ప్రశాంత్ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వచ్చే నెల గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొంటాడన్నారు. గతంలో కూడా అండర్ 14, అండర్ 17 (జమ్మూ, కాశ్మీర్), లోజరిగిన ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాద్యాయుడు వంశీకష్ణ, ఉపాధ్యాయబందం పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం



ఎంపి కేశినేని శివనాథ్‌కు దసరా ఉత్సవ ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల సన్నిధిలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగబోయే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు విచ్చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కును ఇంద్రకీలాద్రి ఆలయ ఈవో శీనా నాయక్ ఆహ్వానించారు. గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎంపి శివనాథ్‌కు ఆలయ ఈవో శీనా నాయక్, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గా ప్రసాద్, వేద పండితులు శ్రీధర్ ఆహ్వానపత్రిక అందించారు. తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు.

హీరో నానితో ఆశీర్వాద్ మసాలా ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నేచురల్ స్టార్ నాని నటించిన "దమ్ముమీదే, స్టార్ మీరే" పేరుతో నూతన ప్రచార కార్యక్రమాన్ని ఐటిసి ఆశీర్వాద్ మసాలా ప్రారంభించిందని ఐటీసీ లిమిటెడ్ వద్ద స్పైసెస్, ఫుడ్స్ డివిజన్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా అన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ప్రచారంతో ఆశీర్వాద్ మసాలా వారి బలం, దయ, అచంచలమైన స్ఫూర్తిపై దష్టి సారిస్తోందన్నారు. జూన్‌లో ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రచారం ఏఐ ఆధారిత వాట్సాప్ బాట్ ఇప్పటికే 1 లక్ష మందికిపైగా అభ్యర్థులను ఆకర్షించిందన్నారు. వినియోగదారులు రొమాన్స్, కామెడీ, థ్రిల్లర్ , యాక్షన్ వంటి శైలులలో నానితో వ్యక్తిగతీకరించిన సినిమా పోస్టర్‌లను సష్టించవచ్చు, వారి వంటగది కథలను సినిమాటిక్ క్షణాలుగా మార్చుకోవచ్చు అని తెలిపారు.



కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసానికి పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం అందిస్తున్న సేవలకుగానూ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు జాతీయ డైయిరీ అభివృద్ధి బోర్డ్ పురస్కారం అందజేసింది. 1965లో స్థాపించిన జాతీయ అభివద్ధి బోర్డు ఆరు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. వజోత్సవ వేడుకలు గురువారం పుదుచ్చేరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌డిడిబితో గత 60 సంవత్సరాలుగా దీర్ఘకాలిక, ఫలప్రదమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, సహకార సమితిని సమర్థవంతంగా నడిపిస్తూ, పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్‌ను గుర్తించి యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులును సత్కరించి, మోమెంటో అందజేశారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి నుండి పురస్కారం అందుకున్నారు. ఈ వేడుకలకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాష్నాథన్, జాతీయ డెయిరీ అభివద్ధి బోర్డు ప్రస్తుత చైర్మన్ డాక్టర్ మీనేష్ షా, పుదుచ్చేరి వ్యవసాయ మంత్రి సి.డిజె. కౌమర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం : డివి కృష్ణ

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-గంపలగూడెం

దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ఐక్యంగా పోరాడాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తెలిపారు. గంపలగూడెం తోటమూలలోని పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని పార్టీ మండల అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి డివి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలేదని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, మత ఉద్రిక్తలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారని తెలిపారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపై తెచ్చి, కేంద్రంలోని నిరంకుశ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన సందర్భంలో ఏచూరి మరణం దురదృష్టకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు కుటుంబరావు, నందిగామ జనార్ధన్‌రావు, బండి వీరబాబు, మీసాల గోపి, వడ్డెరపు మాధవరావు, తెల్లూరి శాంత కుమారి తదితరులు పాల్గొని ఏచూరికి నివాళులర్పించారు.



ఏచూరికి నివాళులర్పిస్తున్న డివి కృష్ణ

ఆత్మహత్యల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్‌అండ్ టెక్నాలజీలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ మనోవైద్య నిపుణులు డాక్టర్ అయోధ్య ఆర్.కె. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులకు, అధ్యాపకులకు ఆత్మహత్యలకు దారితీసే కారణాలు, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సిఎ చిట్టా అమర్ సుధీర్, ట్రెజరర్ కాజా రాఘవయ్య, ఎఆ నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, సైకాలజిస్ట్ కళ్యాణి దేవిరెడ్డి పాల్గొన్నారు.

జూపూడి పేలుడు ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలో జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. గత బుధవారం రాత్రి జూపూడిలోని ఓ ఇంట్లో జరిగిన పేలుడు ఘటనలో గోపి అనే వ్యక్తి మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాఇయ. మందుగుండు సరఫరా చేసి ప్రమాదానికి కారణమైన బాపులపాడు మండలం అనుములకు చెందిన సత్యనారాయణను పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రమాదంలో ఇంటి యజమాని కోటమ్మను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడు అవినాష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. జూపూడి గ్రామంలోని పలు ఇళ్లకు పేలుడు పదార్థాలు సరఫరా చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. దీపావళి పండుగ వచ్చినప్పుడు వివిధ గ్రామాల్లో నిందితుడు టపాసులు చేయిస్తున్నాడు. దీంతో పోలీసులు పేలుడు ఘటనపై లోతుగా విచారణ చేస్తున్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-మైలవరం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మైలవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేపట్టిన రణభేరి కార్యక్రమం గోడపత్రికను గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని, పిఆర్సి కమిషన్ నియమించాలని, డిఏ బకాయిలను విడుదల చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే గంగరాజు, మైలవరం మండలం అధ్యక్షులు ఎం తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వాడపల్లి వసంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సాహితీ సంబరాలతో సమాజంలో చైతన్యం

- కెబిఎన్ కళాశాల సెక్రటరీ తోనుగుంట్ల శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

కుటుంబంలో ఉన్న నలుగురు సభ్యులు ఒకేసారి కలుసుకునే సందర్భాలే కరువైన ఈ రోజుల్లో వందలాదిమంది సాహితీవేత్తల్ని, కళాకారులని కార్టూనిస్టుల్ని ఒకచోట కలిపి ఒక గొప్ప సాంస్కృతిక ఉత్సవాన్ని జరపడం గొప్ప విషయమని కేబీఎన్ కళాశాల సెక్రటరీ తూనుగుంట్ల శ్రీనివాసు అన్నారు. కృష్ణాజిల్లా యంత్రాంగం-ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహిస్తున్న జాతీయ సాంస్కతిక ఉత్సవాలు-2025 పోస్టర్ ను గురువారం కళాశాల సమావేశ హాల్లో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇలాంటి కళా సంస్కతిక సంబరాలు సాహితీవేత్తల్లో కళాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ రాష్ట్ర పర్యాటక శాఖ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించడం హర్షణీయమన్నారు. తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదని బాధపడుతున్న కళాకారులు సాహితీవేత్తలు ఇలాంటి కార్యక్రమాల్ని అవకాశాల్ని తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ ఉత్సవాల కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ... నవంబర్ 22 23 శని ఆదివారాలలో రెండు రోజులపాటు విజయవాడలో నిర్వహిస్తున్న ఈ సంబరాలలో కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆసక్తి ఉన్న కవులు రచయితలు కళాకారులు 9246415150 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు... కార్యక్రమంలో కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణవేణి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ, ఉపాధ్యక్షులు చొప్పా రాఘవేంద్ర శేఖర్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణలో తూనుగుంట్ల శ్రీనివాస్, యేమినేని వెంకట రమణ, కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్ర శేఖర్, కృష్ణవేణి

అతిసార నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి

ప్రజారోగ్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : న్యూ రాజరాజేశ్వరి పేటలో కలుషిత మంచినీరు తాగి 122 మందికిపైగా అస్వస్థతకు గురికావడం, ఒకరు మరణించడం బాధాకరమని ప్రజారోగ్య వేదిక ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ పేర్కొంది. ఈ మేరకు కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ్ ప్రకాష్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అతిసార నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచినీటి పైపులైన్ల మరమ్మత్తులను సకాలంలో చేయకపోవడంతో మురుగు నీరు కలిసి అతిసార కేసులు నమోదవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది కూడా విజయవాడ మొగల్రాజపురం, పాయకాపురం తదితర ప్రాంతాల్లో ఇదే తరహాలో అతిసార కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. విజయవాడ రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఉన్నా, జాతీయ స్థాయిలో స్వచ్ఛసర్వేక్షన్ అవార్డులు పొందుతున్నా ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడంలో నగరపాలక సంస్థ, ప్రభుత్వం విఫలమయ్యాయని పేర్కొన్నారు. అతిసార బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అతిసార కేసులు పునరావతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.